neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 22 బుధవారం ఏప్రిల్ 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

**నీలగిరి వార్త: విలేకరి చొప్పదండి ఏప్రిల్ 21 :**

విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండిలోని ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మరుగుదొడ్లు, డార్మెటరీ హాల్, భోజనశాల పరిశీలించారు. మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సిబ్బంది హాస్టల్లోనే ఉండాలని.. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిపిఓ జగదీశ్వర్, తహసిల్దార్ నవీన్ కుమార్, వార్డెన్ కుమారస్వామి తదితరులు ఉన్నారు

## కామారెడ్డి జిల్లా తనకు కేవలం ఒక పోస్టింగ్ కాదని జీవితాంతం గుర్తుండిపోయే అనుభవం

### భావోద్వేగంగా ఏఎస్పి చైతన్య రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజలతో మమేకం.. సేవలో సంతృప్తి.. విడిపోవడంలో భావోద్వేగం".
కామారెడ్డి జిల్లా తనకు కేవలం ఒక పోస్టింగ్ కాదని, జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని చైతన్య రెడ్డి భావోద్వేగంగా చెప్పారు. కామారెడ్డి జిల్లా తో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం వెళ్లాల్సిందే.. కానీ మనసు ఒప్పుకోవడం లేదు. సవాళ్లతో నిండిన కేసులు, మహిళల భద్రత కోసం తీసుకున్న కఠిన చర్యలు, ప్రజలు తనపై ఉంచుకున్న నమ్మకం, ఇవన్నీ తన సేవా కాలాన్ని మరపురాని జ్ఞాపకాలుగా మార్చాయని కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి భావోద్వేగంగా అన్నారు.జనవరి 1, 2025 న బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి సుమారు 14 నెలల పాటు జిల్లాలో సేవలందించి, తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం పదోన్నతి పొంది సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ గా వెళ్తున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాతో ఏర్పడిన అనుబంధాన్ని, తన అనుభవాలను పంచుకున్నారు.ఏఎస్పీగా కామారెడ్డి తన మొదటి పోస్టింగ్ అని చైతన్య రెడ్డి తెలిపారు. ఇద్దరు ఎస్పీలతో కలిసి పనిచేసే అవకాశం తనకు అనేక విషయాలు నేర్పిందన్నారు. ఈ జిల్లాలో తాను పొందిన అనుభవం తన భవిష్యత్తు సేవా ప్రయాణానికి బలమైన పునాది అయ్యిందని పేర్కొన్నారు.కామారెడ్డి ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. అదే నాకు ఈ ప్రాంతంతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ పెంచింది. వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నా.. నా మనసు మాత్రం ఇక్కడే ఉండిపోతుంది.." అని ఆమె అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై, ముఖ్యంగా మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకొనే వాతావరణాన్ని సృష్టించగలిగామని చైతన్య రెడ్డి చెప్పారు. కామారెడ్డి జిల్లాలో మోసాలు, దొంగతనాలు, హత్యలు, నకిలీ కరెన్సీ కేసులు తనకు పెద్ద సవాళ్లుగా నిలిచాయని చైతన్య రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర గ్యాంగ్‌లను పట్టుకునేందుకు ఇతర రాష్ట్రాలకు వెళ్లడం ప్రత్యేక అనుభవంగా నిలిచిందని పేర్కొన్నారు. "ఆపరేషన్ కవచ్" ద్వారా సదరు ముఠాలను కట్టడి చేయగలిగామని తెలిపారు. మహిళల కేసుల్లో పారదర్శకతను పెంచేందుకు కృషి చేసినట్లు చైతన్య రెడ్డి చెప్పారు. షీ టీమ్‌ను బలోపేతం చేసి, స్వయంగా పర్యవేక్షించామని అన్నారు. పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ధైర్యం పెరిగిందని, నేరుగా ఫిర్యాదులు చేస్తున్నారని చెప్పారు. ఫిర్యాదు చేయడానికి సంకోచించే బాధితుల వద్దకు మఫ్టీలో వెళ్లి ధైర్యం చెప్పిన ఘటనలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.



జిల్లాలో పోక్సో కేసులు పెరిగినప్పటికీ, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించామని ఆమె తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొన్నారు. అవగాహన లోపం వల్ల వచ్చే సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.

## విద్యార్థినిని అభినందించిన నారా భువనేశ్వరి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన చేరుపల్లి రాజేష్ రమ్యల కుమార్తె చేరుపల్లి ప్రణతి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 986/1000 మార్కులు సాధించింది. విద్యార్థిని హైదరాబాదులోని ఎన్టీఆర్ కళాశాలలో విద్యను అభ్యసించింది. మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల చైర్మన్ నారా భువనేశ్వరి అభినందించే కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థినిని నారా భువనేశ్వరి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆమె తెలిపారు.



## బెంగాల్లో తొలిదశ ప్రచారానికి తెర

### 23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్

### బైక్ ర్యాలీలపై ఇసి నిషేధం విధింపు

**కోల్‌కతా,ఏప్రిల్ 21నీలగిరి వార్త:**

అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్ సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. తొలిదశ పోలింగ్ ప్రచారపర్వం ముగిసింది. ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలకు ఉపక్రమించింది. బైక్ ర్యాలీలను పూర్తిగా నిషేధించింది. రాత్రిపూట రాకపోకలను నియంత్రించడం, బైక్‌లపై ఇద్దరు వెళ్లడంపైనా ఆంక్షలు విధించింది. మంగళవారం నుంచే ఆ ఆంక్షలను అమలు చేయాలని ఎన్నికల విధుల్లో ఉండే ఆయా విభాగాలకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేచారు. పాఠశాలలు, కాలేజీ విద్యార్థులను తీసుకెళ్లే వారికి మినహాయింపు ఇచ్చారు. పోలింగ్ రోజు కూడా ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. ఎన్నికల వేళ ఓటర్లపై బెదిరింపులకు పాల్పడటం, పోలింగ్‌కు వెళ్లే వారికి ఆటంకం కలిగించడం, జామింగ్‌లను నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. మినహాయింపు కోరుకునే వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇరుకుగా ఉండే వీధుల్లో నగదు, మద్యం తరలించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు బైక్‌లను ఉపయోగించే అవకాశం ఉందని ఓ అధికారి పేర్కొన్నారు.

## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

2లో

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేని మళ్లే వివరణ ఇచ్చిన ఖర్గే



## నేడు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

**నీలగిరి వార్త:**

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. ఈ విషయం అందరికీ తెలిసిందే. మరి ఇలాంటి భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించ కుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతు న్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. 1969వ సంవత్సరంలో అమెరికా రాష్ట్రం కాలిఫోర్నియాలోని శాంటా బార్బరలో చమురు విస్ఫోటనం వల్ల జరిగిన విపరీతమైన నష్టాన్ని చూసిన తరువాత అమెరికా పార్లమెంట్ సభ్యుడు గేలార్డ్ నెల్సన్ ఏప్రిల్ 22 వ తేదీని ధరిత్రి దినోత్సవంగా ప్రకటించారు. తొలి ధరిత్రి దినోత్సవం యూనిటెడ్ స్టేట్స్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ సంస్థ ఆవిర్భవానికీ, పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన గాలి, అంతరించిపోతున్న జాతుల పరిరక్షణ చట్టాల రూపకల్పనకూ దారి తీసింది..ప్రతి సంవత్సరం దాదాపు ఒక నూరుకోట్ల మంది జరుపుకునే అతి పెద్ద వేడుకలలో ఈ ధరిత్రి దినోత్సవం ఒకటి. ఈ సంవత్సరం మనం జరుపుకునేది '57'వ ప్రపంచ ధరిత్రి దినోత్సవం. ఈ వారం మొత్తం, అలాగే ఏప్రిల్ 22వ తేదిన పర్యావరణ పరిరక్షణ పట్ల సామాజిక స్పృహను, స్పందనను పెంపొందించేందుకు ప్రపంచంలోని భిన్న జాతుల వారు, భిన్న విశ్వాసాలకు చెందిన వారు, భిన్న నేపథ్యం కలిగిన వారు, అందరూ కలిసి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఉత్సవాలు, ఊరేగింపులు, కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ ఏడాది ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ధరిత్రీ పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి చేయా లని నిర్ణయించుకున్నారా? అయితే, పెద్దపెద్ద నిర్ణయాలు ఏమీ తీసుకోనక్కరలేదు. మన రోజువారీ అలవాట్లు, కార్యక్రమాల్లో కొన్నింటిని మార్పు చేసుకుంటే చాలు. అవి తెలుసుకోండి.

1. బయటికెళ్ళేందుకు కారును కాకుండా నడిచి వెళ్ళడం లేదా సైకిల్ ను ఎంచుకోండి

2.పలుమార్లు కారులో ప్రయాణించకుండా ఇతరులతో కలిసి పనులు పంచుకోండి 3.మాంసాహారానికి దూరంగా ఉండండి. తద్వారా కార్బన్ ఉద్గారాల ప్రభావాన్ని తగ్గించండి 4.పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగిం చండి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించండి 5.పునర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్, బ్యాగ్‌లనే ఉపయోగించండి 6.అవసరం లేనప్పుడు విద్యుత్ బల్బులను ఉపయోగించద్దు 7.బిల్లులను తీసుకోవడం, కట్టడం ఆన్‌లైన్‌లోనే చేయండి 8.స్థానిక మార్కెట్‌లోనే షాపింగ్ చేయండి, స్థానికంగా దొరికే ఆహారాన్నే వినియోగించండి 9.సాధ్యమైనంత వరకూ రీసైక్లింగ్‌కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించండి 10.డిస్పోజబుల్ ప్యాకేజీలకు దూరంగా ఉండండి. మన ఇంట్లో, చుట్టుపక్కల పరిసరాల్లో భూగోళ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మానవాళి పురోగమన చర్యలకు తోడ్పడండి. ధరిత్రి పరిరక్షణకు స్ఫూర్తిని పెంచుకోండి. 'హ్యాపీ ఎర్త్ డే'.




## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

- బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 21(నీలగిరి వార్త:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్ర వాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయ కుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావిం చారు. బాధ్యాతాయుతమైన ప్రధాన మంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.



# పవన్ కళ్యాణ్ క్షేమం కోసం అపమృత్యుంజయ హోమం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేతపవన్ కళ్యాణ్ ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామ జనసేన నాయకుడు డిఎన్ఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం వేద పండితులతో అపమృత్యుంజయ హోమం శ్రీ చక్ర నవ వర్ణ అర్చన ఏకాదశ వర రుద్రాభిషేకం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎన్ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన ఇటీవలశాస్త్ర చికిత్స చేయించుకున్నారని త్వరగా కోలుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయంగా మరన్ని ఉన్నంత పదవులు పొందాలని ప్రత్యేక హోమాలు అభిషేకాలు పూజలు నిర్వహించానని తెలియజేశారు.



# పైడిమెట్ట గ్రామం లో పునరుద్ధీన్చబడిన విద్యుత్ వెలుగులు

కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో చాలా కాలంగా వీధిలైట్లు వెలుగక గ్రామం అంతా చీకటిమయంతో అంధకారములో మగ్గుతు, గ్రామ వీధిలన్నియు చీకటిగా ఉండటంతో అనేక పురుగు, పుట్ర తో గ్రామస్తులందరూ బయ్యాందోళనలతో నివసిస్తున్నారు. ఈ విషయం పై పలుమార్లు పంచాయతీ సెక్రటరీ కి పిర్యాదు చెయ్యడం జరిగింది. ఎప్పుడు అడిగిన పంచాయతీలో నిధులు లేవు అని చెప్పేవారు. ఈ విషయం పై తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ ఇంచార్జి అధికారి ఈ.ఓ.పి ఆర్డీ దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి, కాంట్రాక్టర్ కి తెలియపర్చి వీధి లైట్లు తిరిగి ఏర్పాటు చేశారు. వీధి లైట్లు అన్నియు తిరిగి వెలుగించుటకు గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు ఎలక్ట్రీషియన్ సేవలు అందించటం, వీధి లైట్లు మరల వెలిగిస్తున్నందుకు పైడిమెట్ట గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# రీ-సర్వే ని వినియోగించుకోండి రైతులకు తహసిల్దార్ సూచన

కొవ్వూరు నీలగిరి వర్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలంలో ఐదవ పేజ్ రీ సర్వే లో భాగంగా అన్నదేవరపేట లో చేపట్టనున్న రీ-సర్వే కి అన్నదేవరపేట గ్రామ రైతులు సహకరించాలని తాళ్లపూడి మండల తహశీల్దార్ లక్ష్మి లావణ్య వెల్లడించారు. ఈ మేరకు అన్నదేవరపేట సచివాలయం మంగళవారం వద్ద రీ-సర్వే గ్రామసభ నిర్వహించారు. రైతులంతా అధికారులకు అందుబాటులో ఉండి సహకారం అందించాలని కోరారు. సంబంధిత విఆర్వో, గ్రామ సర్వేయర్ల ను కలసి వారి యొక్క భూమి వివరములను తెలియజేసి రీ సర్వే విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ తో పాటు మండల సర్వేయర్ సత్యనారాయణ, విఆర్వో లు సంజీవ రావు, నాగేశ్వరరావు, ప్రవీణ్, లీల, ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి డి.ఎస్.సి.శ్రీనివాస్, గ్రామం లోని టీడీపీ నాయకులు కె.రామాంజ నేయులు, పైడిమెట్ట స్కిం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, రైతులు హాజరు అయ్యారు. కాగా అందరితో గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.




# కర్మాగార నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి... ఎమ్మెల్యే ముప్పిడి








కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

- కొవ్వూరు : ఇండస్ట్రియల్ యాక్ట్ ప్రకారం ఐ పంగిడి రిలయెన్స్ బయో గ్యాస్ ఇండస్ట్రీ లో నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా సంబంధిత అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న బయో గ్యాస్ ప్లాంట్ లో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కర్మాగార, పొల్యూషన్, ఫైర్ సంబంధిత అధికారులు, రిలయన్స్ ప్రతినిధులతో ఐ పంగిడి లోని ప్లాంట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను స్థానిక ప్రజలు పలు తీసుకువచ్చారు. పరిశ్రమ నుంచి దుర్వాసన వస్తుందని, ఆ గాలి పీల్చడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని , రక్షణ లేకుండా గడ్డిని నిల్వ చేయడం వల్ల ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్యాక్టరీ లకు సంబంధించి నిపుణుల బృందం పరిశీలిస్తుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా, రక్షణ చర్యలు ఏవిధంగా ఉన్నాయి అనేదాని పై అధికారులు నివేదిక అందజేస్తామని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను చేపట్టాల్సిందిగా సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే ఆదేచించారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ మార్టిన్ లూథర్ కింగ్ , సహాయక లేబర్ ఆఫీసర్ విజయ ప్రకాష్, కర్మాగారాల ఉప ముఖ్య తనిఖీ అధికారి కే కృష్ణమూర్తి, పొల్యూషన్ కంట్రోల్ అసిస్టెంట్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి గౌతమ్, కర్మాగార తనిఖీ అధికారి కే శ్రీనివాస్, కొవ్వూరు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వేణు, రిలయెన్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కిరణ్ కుమార్, మేనేజర్ ఆనంద్, చీఫ్ ఇంచార్జి బషీర్, కొవ్వూరు జనసేన ఇంచార్జి టివి రామారావు, ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆల్ హరిబాబు కాపవరం సొసైటీ అధ్యక్షుడు సుంకర సత్తిబాబు ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాక విజయ్ కుమార్ జొన్న బాలకృష్ణ చౌటుపల్లి శివ ఎరు బండి వెంకట్రావుకొవ్వూరు మండల తహాసిల్దార్ ఎం దుర్గా ప్రసాద్, కొవ్వూరు రూరల్ సిఐ విజయబాబు, రూరల్ ఎస్సై శ్రీహరి తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# తల్లి కూతురు అదృశ్యం.. కేసు నమోదు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి




తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన కడిమి కీర్తన, ఆమె కూతురు విస్సి లు అదృశ్యమైనట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు ఈనెల 18వ తారీకు శనివారం మధ్యాహ్నం మలకపల్లి గ్రామం నుండి కీర్తన కొవ్వూరు లో గల సోదరుడు ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పి సుమారు ఒంటి గంటకు బయలుదేరి వెళ్లారని, అదే రోజు సాయంత్రం 4:30 గంటల సమయంలో కీర్తన ఇంకా ఇంటికి రాలేదని చెప్పటమ్ తో కీర్తన భర్త సాయి ఆందోళనకు గురై కడిమి కీర్తన మరియు కుమార్తె కడిమి విస్సీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించి నప్పటికీ, ఆమె ఆచూకీ లభించలేదు. కడిమి సాయి తమ బార్య కీర్తన, కుమార్తె విస్సి లు కోసం ఆచూకీ తీయాలని పోలీస్ లను ఫిర్యాదు చేశారు ఈ మేరకు తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ , మిస్సింగ్ కేసు నమోదు చేసి నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. వీరు ఆచూకీ తెలిసినవారు సెల్ 9440796625,9154875592,9154875593 అనే నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు

# ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు

## -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నీలగిరి వర్తా ప్రతినిధి :



ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి భారీగా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల,ఇతర జిల్లాల ప్రజలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా సోదరమణులు, యూత్ కాంగ్రెస్ సోదరులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ సిబ్బందికి మరియు డీ ఎస్ బి వాలంటీర్స్ కు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సమన్వయం, క్రమశిక్షణ వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర అభినందనీయమని మంత్రి అన్నారు.

# ఫార్మాసిటీ భూముల్లో సాగు కుదరదు

## రైతులను హెచ్చరించిన అధికారులు

## క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన

నీలగిరి వర్తా ప్రతినిధి

ఫార్మాసిటీ భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఇకపై అక్కడ వ్యవసాయం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఆర్డీవో అనంతరెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. నానక్ నగర్, మేడిపల్లి, కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. అక్కడి అసైన్డ్ భూముల స్థితిగతులను అంచనా వేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. గతంలోనే ఫార్మాసిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 14 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి రైతులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆర్డీవో గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందుకున్న రైతులు, రాబోయే వర్షాకాలం సీజన్‌లో సేకరించిన భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు వేయకూడదని, ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నష్టపరిహారం పొందిన తర్వాత ఆ భూమిపై హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని, కాబట్టి అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలను పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ అయ్యప్పతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ శివార్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గత కొంతకాలంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. భూముల స్వాధీనం విషయంలో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తోంది. గతంలో భూసేకరణ సమయంలో కొన్ని గ్రామాల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ.. మెజారిటీ రైతులకు పరిహారం అందించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూములను అభివృద్ధి పనులకు సిద్ధం చేస్తున్న తరుణంలో.. అక్కడ మళ్లీ సాగు చేపడితే పనులకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరైనా ఆదేశాలు ధిక్కరించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

న్రీలగిరి వర్తా ప్రతినిధి

బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సి ఎం ఎస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాగం నాగేందర్ యాదవ్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జి.సృజన ఐ ఎ ఎస్ ని సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించిన శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే ప్లైఓవర్ అభివృద్ధి వలన రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని.. కానీ ఈ ప్రాంతంలో గత 30 ఏళ్లు గా నివసిస్తునటువంటి పేద కుటుంబాలకు చెందినవారు ఉన్నందున వారిని దృష్టిలో పెట్టుకుని ప్లైఓవర్ పనులను 30 మీటర్ల వరకు మాత్రమే కుదించి భూసేకరణ చేపట్టి ప్లైఓవర్ నిర్మాణం ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని అలాగే తారానగర్ మార్కెట్ మెయిన్ రోడ్డు ను 80 ఫీట్ లకు కుదించి మెయిన్ రోడ్డు అభివృద్ధి పరచాలని కమిషనర్ కీ వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. సీఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన దృష్టి సారించిన్నట్లు మాజీ కార్పొరేటర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.



## బృందావన్ మిడోస్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 35 లక్షల నిధులు మంజూరు చేయించిన మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 21):**



సాహెబ్ నగర్ డివిజన్ బృందావన్ మిడోస్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 35 లక్షల నిధులను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మంజూరు చేయించారు. ఆ కాలనీలో గుంతలమయమైన రోడ్ల అవస్థలపై కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మధుయాష్కీ గారిని కలిసి వివరించారు. వర్షాకాలంలో బురదమయంగా రోడ్లు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ఈ క్రమంలో అక్టోబర్ నెలలో మధుయాష్కీ బృందావనం మిడోస్ కాలనీని సందర్శించి స్వయంగా సమస్యలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఆయన సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 35 లక్షల నిధులు మంజూరు చేయించారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. తమ కాలనీలో రోడ్ల కు నిధులు మంజూరు చేయించిన మధుయాష్కికి ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్కాపూర్ లో చలి వేంద్రం ప్రారంభించిన సర్పంచ్ పండరి

**తాండూరు, ఏప్రిల్ 21 నీలగిరి వార్త :**

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ పండరి చలి వేంద్రం ప్రారంభించారు. మంగళవారం గ్రామంలోని బ్యాంకు సమీపంలో ప్రజలకు దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయ లక్ష్మి, కార్యదర్శి ఇస్మాయిల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది- వొడితెల ప్రణవ్

**నీలగిరి వార్త :**

హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ట్రై మోటరైజ్డ్ స్కూటీలను,ఎలక్ట్రికల్ ఆటోను లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య గారు,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారు..అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో రాష్ట్రం మొత్తం 8000ల ఉపకరణాలు అందజేస్తున్నామని అన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగుల కోసం 1500 స్కూటీలు ఇవ్వగా,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒకే సంవత్సరంలో 2000 ట్రై మోటరైజ్డ్ స్కూటీలను అందజేశామని తెలిపారు.ఈ ఉపకరణాల ద్వారా వారిలో మనోస్థర్యాన్ని నింపడమే కాకుండా వారికి ఆర్థిక భరోసాను స్వయం ఉపాధినీ కల్పిస్తున్నామని అన్నారు.వాహనాలు పొందిన వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని గారు,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి, సంరక్షణ బీజేపీతోనే సాధ్యం





**- యు. రమేశ్ కుమార్**

**తాండూరు, ఏప్రిల్ 21 నీలగిరి వార్త :**

దేశ అభివృద్ధి, సంరక్షణ బీజేపీతోనే సాధ్యం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్ అన్నారు. తాండూర్, యాలాల్ మండలాల కార్యకర్తల కోసం నిర్వహించిన పండిత్ దీనదయాళ్ ప్రశిక్షణా అభియాన్ రెండవ రోజు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యు. రమేశ్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ, సమగ్ర పురోగతి బీజేపీ నాయకత్వంలోనే సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.తాండూరు అసెంబ్లీ బీజేపీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమర్థవంతమైన స్పందన వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అంశాల వారీగా బీజేపీ వక్తలుగా బాలేశ్వర్ గుప్తా (బూత్ స్థాయి పార్టీ కార్యక్రమాలు),మనోహర్ రావు (పార్టీ వికాసం -- చరిత్ర), కృష్ణ ముదిరాజ్ (వికసిత్ భారత్ 2047 సవాళ్లు),పటేల్ విజయ్ (కార్య పద్ధతి),బంటారం భద్రేశ్వర్ (కార్య విస్తరణ)పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించి కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. మండలాల అధ్యక్షులు శివకుమార్, వీరేశం, జి.ఎస్. మల్లికార్జున, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్లు కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, సంగెం ఉప సర్పంచ్ వెంకటేష్, మధు మోడీ, రమేశ్, శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మరియు శిక్షణ తరగతుల కన్వీనర్ సందీప్, బండారి శ్రీకాంత్ తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అవినీతి పై పోరాటం

**కౌన్సిలర్ ఇర్షాద్**

**తాండూరు, ఏప్రిల్ 21 నీలగిరి వార్త**



: అవినీతి పై పోరాటం కొనసాగిస్తానని తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత కుటుంబ సమస్యను కొందరు తప్పుదారి పట్టించి నా మీద, నా కుటుంబ సభ్యుల మీద సెక్షన్ 498ఏ కింద కేసులు నమోదు చేయించారని అన్నారు. ఈ సందర్భంలో, వికారాబాద్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ బెయిల్ పేరుతో ఒక్కొక్కరికి ?10,000 చొప్పున మొత్తం ?60,000 లంచం డిమాండ్ చేయడంతో ఏ సి బి అధికారులను ఆశ్రయించిన్నట్లు తెలిపారు. చట్టాన్ని గౌరవించే పౌరులమై, ఈ అవినీతి డిమాండ్‌ను సహించలేక, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో దాని ఫలితంగా, లంచం స్వీకరిస్తున్న సమయంలో సంబంధిత పోలీస్ అధికారులు పట్టుబడటం జరిగిందన్నారు. ఇది నా వ్యక్తిగత విషయం మాత్రమే కాదు---సమాజంలో జరుగుతున్న అవినీతి పై పోరాటం అన్నారు. ఇప్పటివరకు 5 మంది అవినీతి అధికారులను చట్టం ముందు నిలబెట్టడంలో నేను భాగస్వామి అయ్యానన్నారు. ప్రజల హక్కుల కోసం, న్యాయం కోసం నేను ఎప్పటికీ వెనుకడుగు వేయనని చెప్పారు.ఎక్కడైనా అవినీతి జరుగుతుంటే ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి పోరాడండని, చట్టం మీకు తోడుగా ఉంటుందని పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఉప్పరి శేఖర్ సాగర్

### హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు...

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ నాయకులు, స్వచ్ఛ తెలంగాణ దినపత్రిక సీఈవో ఉప్పరి శేఖర్ సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో మీడియా అక్రిడేషన్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ?నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం పోరాడే నాయకుడిగా శేఖర్ సాగర్‌కు మంచి గుర్తింపు ఉంది. ప్రజా సమస్యల పట్ల తనదైన శైలిలో వార్తా కథనాలను అందిస్తూ, నిరుపేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్న ఆయనను ఈ పదవి వరించడం పట్ల జిల్లావ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. శేఖర్ సాగర్ నియామకం పట్ల పలువురు సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా శేఖర్ సాగర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందేలా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంత్ నగర్ చెరువు పునరుద్ధరణకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రీకారం చుట్టారు.





## 253 లక్షలతో అభివృద్ధి పనుల ఘన ప్రారంభం.

**నీలగిరి వార్త :, గోదావరిఖని:**

రామగుండం నగర అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు ముందుకుపడింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రశాంత్ నగర్ చెరువు పునరుద్ధరణ పనులకు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారు మంగళవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. సుమారు ?253 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి కార్యక్రమం, ప్రాంతీయ ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనాలను అందించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా పర్యావరణ సమతౌల్యానికి మూల స్తంభాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల మట్టం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని అన్నారు. అలాగే వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను సంరక్షించడం అత్యంత అవసరమని తెలిపారు.ప్రశాంత్ నగర్ చెరువు అభివృద్ధి పనులలో చెరువు శుద్ధి, గట్టుల బలపరచడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించడం, పరిసర ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దడం వంటి కీలక పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయ్యాక చెరువు ప్రాంతం ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు ఒక మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.నగరాభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ తరహా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రమావత్ రవి నాయక్ వారి సోదరుల ఆర్థిక సహాయంతో వారి తండ్రిగారైన పిత్యా నాయక్ జ్ఞాపకార్థం వెంకటంపేట గేటు దేన్యా తండాలో మంగళవారం ఉచిత కంటి బీపీ షుగర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 105 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయగా పదిమందిని శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య ,బుడిగ వెంకటయ్య ముదిరాజు, శివకృష్ణ ,సర్పంచ్ కొండలు, హనుమ ,బగ్గు, హరి, శ్రీనివాస్ ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో జయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

జేఈఈ మెయిన్స్ లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట నుండి 5 విద్యార్థులు 99 పైన పర్సంటేజ్ 26 గురు విద్యార్థులు 90 ఆపైన 74 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన ఎన్. సాయి రిత్విక్ 99.55, జి శ్రీనిక 99.43, ఎస్ ఆశువర్ధన్ 99.36, ఎం రితిన్ శెట్టి 99.23, సిహెచ్ శివకుమార్ 99.09, ఎస్కే నేహా 98.68, డి సిరి 97.16, ఎండి హాదియా 96.96, జీ వంశీ 96.09, జి హర్షిత 95.92, వి గౌతమ్ కుమార్ 95.71 పర్సంటేజ్ సాధించారని తెలిపారు. ఆల్ ఇండియా అన్ని కేటగిరీ లలో 115, 563, 862, 963 లతో పాటు 5000 లోపు 10 ర్యాంకులు, 10000 లోపు 18 ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు అభినందించారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రమావత్ రవి నాయక్ వారి సోదరుల ఆర్థిక సహాయంతో వారి తండ్రిగారైన పిత్యా నాయక్ జ్ఞాపకార్థం వెంకటంపేట గేటు, దేన్యా తండా గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత కంటి బీపీ షుగర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 105 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయగా పదిమందిని శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య ,బుడిగ వెంకటయ్య ముదిరాజు, శివకృష్ణ ,సర్పంచ్ ఆర్. కొండలు, హనుమ నాయక్ ,బగ్గు నాయక్, హరి నాయక్, శ్రీనివాస్ నాయక్ ,శంకర్ నాయక్, సాయి నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షానికి కూలిన చెట్టు

### తప్పిన ప్రమాదం భారీగా నష్టం

### తక్షణ చర్యలు చేపట్టిన మున్సిపల్ చైర్పర్సన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ వీధి లో ఇంటిపై యాప చెట్టు కూలి పడింది. మంగళవారం సాయంకాలం భారీగా కురిసిన వర్షానికి ఎంఏ అంజద్ ఇంటిపై రోడ్డుపై ఉన్న పురాతన యాప చెట్టు ఇంటిపై ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంటిలోనే ఉన్న అంజద్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉడికిపడ్డారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపు ఇంటి పైన గోడలు కూలిపోవడంతో పక్కింటి రేకులు రేకుల ఇంటిలో సీలింగ్ పూర్తిగా ధ్వంసం అయింది. ఈ సంఘటనతో ఆ బజారులో పూర్తిగా రెండు మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చెట్లు, కొమ్మలను తొలగిస్తూ జెసిపి ద్వారా చెట్టును తొలగించారు. అంజద్ మాట్లాడుతూ తమ ఇంటిలో బంధువులతో ఉన్నామని గాలి వాన ఒక్కసారిగా వీచడంతో పెద్ద శబ్దం వచ్చిందని యాప చెట్టు ఉన్నపలంగా తమ ఇంటిపై పడిందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ పురాతన ఇండ్లలో నివసించే రాదని అలాంటి ఇండ్లు ఉన్నట్లయితే మునిసిపల్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.చెట్లను తొలగించే పనిలో శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, గుత్తే జవాన్లు శరత్ ,రాజేష్, తదితరులు ఉన్నారు.



# దేవరకొండ ఎస్బిఐ లో రూ. 2.65 కోట్ల భారీ మోసం నలుగురి అరెస్ట్






### బ్యాంకు మేనేజర్, హౌస్ కీపింగ్ ఉద్యోగి కలిసి పక్కా స్కెచ్.. రూ. 2.42 కోట్లు స్వాధీనం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ ) అగ్రికల్చరల్ కమర్షియల్ బ్రాంచ్ ( ఏసీబీ) లో జరిగిన భారీ ఆర్థిక మోసాన్ని నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. కేవలం ఎనిమిది రోజుల్లోనే కేసును కొలిక్కి తెచ్చి, ప్రధాన నిందితులతో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 2,42,10,000 నగదు, 6 స్మార్ట్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కేసు వివరాలను వెల్లడించారు.

**అసలేం జరిగిందంటే?**

దేవరకొండ బ్రాంచ్‌లో ఐదేళ్లుగా కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణికి కంప్యూటర్ పరిజ్ఞానం మెండుగా ఉంది. బ్యాంకు సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సాయం చేస్తూ, అంతర్గత వ్యవస్థలపై పట్టు సాధించాడు. అప్పుల బాధలో ఉన్న చక్రపాణి, సులభంగా డబ్బు సంపాదించేందుకు సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులుతో చేతులు కలిపాడు.

**మోసం చేసిన విధానం (మోడుస్ ఆపరేండి )**

నిందితుడైన బ్యాంకు మేనేజర్ రామాంజనేయులు తనకున్న అధికారంతో గత కొన్నేళ్లుగా లావాదేవీలు జరగని (ఇనాక్టివ్ ) 10 ప్రధాన ఖాతాలను గుర్తించాడు.ఆయా ఖాతాదారుల వివరాలతో వెబ్‌సైట్ల సాయంతో నకిలీ పాన్, ఇతర గుర్తింపు పత్రాలను సృష్టించారు.

డిజిటల్ చోరీ: బ్యాంకులో రద్దీగా ఉన్న సమయంలో మేనేజర్ల లాగిన్ ఐడీలను గమనించి, చక్రపాణి రహస్యంగా ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్లను లింక్ చేశాడు. అనంతరం యోనో యాప్ ద్వారా కొత్త పిన్ నంబర్లను సృష్టించి నగదును ఇతర ఖాతాలకు మళ్లించారు.

సహ నిందితుల పాత్ర: రికవరీ ఏజెంట్ రాంలాల్, ఫోటోగ్రాఫర్ శివలు ఈ అక్రమ సొమ్మును డ్రా చేసేందుకు మధ్యవర్తులను ఏర్పాటు చేసి కమిషన్ పద్ధతిలో నగదును పంచుకున్నారు.

**బయటపడిందిలా..**

హైదరాబాద్‌లోని కోటి బ్రాంచ్‌కు చెందిన పల్లటి నరేందర్ అనే ఖాతాదారుడి కేవైసీ అప్డేట్ అయినట్లు ఇమెయిల్ రావడంతో అతను వెంటనే అప్రమత్తమయ్యాడు. బ్యాంకును సంప్రదించడంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 13న దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు.

**అరెస్ట్ అయిన వారు:**

లెండల చక్రపాణి (25) – ప్రధాన నిందితుడు, హౌస్ కీపింగ్ ఉద్యోగి.
పుట్ట వెంకట రామాంజనేయులు (37) – సూర్యాపేట ఎస్‌బీఐ మేనేజర్.
కేతవత్ రాంలాల్ (35) – ఎస్‌బీఐ రికవరీ ఏజెంట్.,మారేపల్లి శివ (31) – ఫోటోగ్రాఫర్.కేసును సమర్థవంతంగా ఛేదించిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి, ఎస్ఐ బి. రాజు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మిషన్ భగీరథ పథకంలో అవినీతి పై విచారణ చేయాలి.

### గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు,నల్లాలు వేయకుండానే బిల్లులు డ్రా చేశారని ఆరోపణ

### అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని.. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 21**

మునగాల:గతప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో జరిగిన అవినీతి పై సూర్యాపేట జిల్లాకలెక్టర్ తేజస్ నందలల్ పవార్ స్పందించి కఠిన చర్యలుతీసుకోవాలని సిపిఎం పార్టీమండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు .మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం పార్టీకార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మాట్లాడారు.ఇంటింటికీ మంచినీటిని అందించేందుకు గత శాఖ ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలోని అవినీతి, అక్రమాలపై విచారణకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవార్ ఆదేశించాలని ఆయన కోరారు. ఈ పథకంలో సుమారు కోట్ల మేర అవినీతి జరిగిందని, మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడ చేసిన పనులు, ఖర్చు చేసిన నిధుల పై విచారణ చేయాలని పేర్కొన్నారు.ఇంటింటికీ మంచినీటి అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయా పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆయన చెప్పారు.




గ్రామాల వరకూ పైపు లైన్లను వేసినా.. గ్రామాల్లో మాత్రం పాత ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపు లైన్లకే లింక్ చేసినట్లు తెలుస్తోంది. పలు గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లను వేయకుండానే వేసినట్లు బిల్లులు కూడా తీసేసుకున్నారని తద్వారా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలుజరిగాయని ఆరోపణలు వచ్చాయి.సదరు అక్రమాలపై విచారణజరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, సిపిఎం మండలకమిటీసభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం







**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని వెంకటేశ్వర్లు అరుణల ద్వితీయ కుమార్తె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 977/1000 మార్కులు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఈడెం రాములు మంగళవారం విద్యార్థిని ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి సీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో రాణిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఆత్మవిశ్వాసం అంకితభావం దీక్ష పట్టుదల తో విద్యను కొనసాగించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సెక్రెటరీ మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, విద్యార్థిని తల్లిదండ్రులు ముసిని వెంకటేశ్వర్లు అరుణ, బాబాయి చిన్నమ్మ ముసిని రమేష్ స్రవంతి , ముసిని గంగయ్య మల్లేశ్వరి రాజు, గంజి ధనమ్మ పున్నశైలజ, గుర్రం రామేశ్వరమ్మ , జెల్లా బుచ్చమ్మ ఆంజనేయులు, చిట్టిపోలు శ్యామ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఎల్. సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో 19000/ వేలరూపాయల నిత్యవసర సరుకులు అందజేత

### ఎన్.టి.ఎల్. యజమాన్యం సేవాగుణం అభినందనీయం

### ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 21**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపరిధిలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాధలకు ఎన్.టి.ఎల్. సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమంలో కావాల్సినటువంటి నిత్యవసర సరుకులు వారం రోజులు సరిపడా కొనుగోలు చేసి సుమారు 19 వేల రూపాయల నిత్యవసర సరుకులను ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో అందజేయడం జరిగింది, 25 కేజీల రైస్ బ్యాగులు మూడు, 20 కేజీల వెజిటేబుల్స్, వీటితోపాటు సరుకులు ఇప్పించడం జరిగింది, ఎన్.టి.ఎల్. సంస్థవారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఈ విధంగా అందజేయడం మా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ప్రతి ఒక్కరు కూడా వృద్ధులకు అనాధలకు చేదోడు వాదోడుగా ప్రతి ఒక్కరు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగావారుఅన్నారు, ఆశ్రమనిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ, ఎన్ టి ఎల్ సంస్థ వారు ముందుకొచ్చి వారం రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసినందుకు వారికి వారి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఆశ్రమానికి చేదోడు వాదోడుగా ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని,ఈసందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఎల్. సమస్త ప్రతినిధులు ఎం సురేష్, కోటేశ్వరరావు, విష్ణు, జ్యోతి, చందు,తదితరులు పాల్గొన్నారు.






## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### - కొనుగోలు కేంద్రలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

### - రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 21**

మునగాల:జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసెలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌలిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా



ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమములు ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయన లేని మొదటి పుట్టిన రోజు మనసు బాధగా ఉంది

### కేక్ కటింగ్ లు, బాణా సంచాలు వద్దు వీలైతే సేవా కార్యక్రమాలు చేయండి

### -అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

గత 30 సంవత్సరాలుగా ప్రతి జన్మ దినోత్సవాన్ని మాజీ మంత్రివర్యులు దివంగత సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలసి జరుపుకున్నానని ప్రస్తుతం ఆయన లేని బాధ మనసు నిండా ఉందని అందుకే నేడు నిర్వహించే తన జన్మదిన వేడుకలను ఆడంబరాలు లేకుండా నిరాడంబరంగా జరపాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తన అభిమానులు నిరాశ చెందవద్దని గత 30 సంవత్సరాలుగా ప్రతి జన్మదినోత్సవన్నీ నా అభిమాన నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి నిర్వహించు



కున్నానని అన్నారు. దామన్న పుట్టినరోజు అయినా తన పుట్టినరోజు అయిన ఒకేలా నిర్వహించుకున్నామని అలాంటిది ఆయన లేకుండా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం బాధగా ఉందన్నారు. అందుకే దామన్న తన జీవితమంతా ప్రజాసేవకు పాటుపడ్డారని ఆయన బాటలో నడుస్తూ తన పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఏలాంటి కేకులు కట్ చేయకుండా, బాణాసంచాలు పేల్చకుండా వీలైతే సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఈ విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

### రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 21**

మునగాల:జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది.ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు.దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.







## 9.వ షెడ్యూల్ 70% రిజర్వేషన్లు పెట్టాలి.

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బీసీ 42% రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలి తమిళనాడులో69% అమలు జరిగింది ప్రస్తుతం బీసీ. 42% . . 18% . 10%=70% 9వ షెడ్డులో 70% రిజర్వేషన్ లో పెట్టాలి అప్పుడే రాష్ట్రపతి ఆమోదం అవుతుంది ఎన్డీఏ యూపీఏలు సహకరించాలి పార్లమెంట్ రాజ్యసభలో బిల్లు పెట్టాలి కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ చేసిన ప్రకారం గుణగణగా చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ఈ విధంగా 56% బిసి 17 శాతం ఎస్సి 10 శాతం ఎస్టీ వసీలు 10 శాతం బీసీ మొట్టమొదట కమిషన్ 1953 వేసినప్పుడు ఒక జాతీయ పార్టీ వ్యతిరేకించింది మండల కమిషన్ 1979లో ఆధారంగా ఓ బి సి అమలు చేశారు 1990లో మండల కమిషన్ సిఫారస్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్లకు 27% రిజర్వేషన్లను ఇచ్చారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి 1992లో ఇంద్ర స్వాహి 50% రిజర్వేషన్ దాటదని తీర్పు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కుల ఘన ప్రకారం 56% బీసీలకు 17% ఎస్సీలకు 10% ఎస్టిలకు 10 శాతం ఓసీలు రిపోర్టు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజనాల అన్నారు.



## భూపాలపల్లి ఏరియా బీ ఎం ఎస్ నుండి ఐ ఎన్ టీ యు సి లో చేరికలు..

**జయశంకర్ భూపాలపల్లి.ఏప్రిల్ 21**

**నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి ఐ ఎన్ టీ యు సి యూనియన్ ఆఫీస్ లో మంగళవారం భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టీ యు ాస్సేన్,కేటీకే-ఓసి -II ప్రాజెక్ట్ పిట్ టీ ఐ అధ్యక్షులు , భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టీ యూ సీ నాయకులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ , సింగరేణి బీ సీ -ఓ బీ సీ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్ కుమార్, కేటీకే -ఓ సీ -II ప్రాజెక్ట్ ఐ ఎన్ టీ యు సీ సేఫ్టీ కమిటీ , మైన్స్ కమిటీ , టెంపుల్ కమిటీ నాయకుల ప్రోస్తాహం తో భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టీ యు సీ ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ృన్, జీబిసిసిఐ-11 స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు డా .బి జనక్ ప్రసాద్ కార్మికుల సమస్యల పై యాజమాన్యం తో ఎప్పటి కప్పుడు చేర్చిస్తూ మైనింగ్ స్టాఎయు సీ లో చేరుటకు ఆసక్తి చూపిన సారా శ్రీనివాస్ భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టీ యూ సీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, ఐ ఎన్ టీ యు సీ జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్, ఐ ఎన్ టీ యు సీ సెంట్రల్ వైస్ రకాలుగా ఐఎన్టియుసి ముందుండి పోరాడుతున్నదని ఎన్టియుసి ఒక బాధ్యతగా భావిస్తుందని ఈ కలను నిజం చేసే బాధ్యతను ఐఎన్టియుసి తీసుకుంటుందని అన్నారు.ఈ కార్య క్రమం లో ఐ ఎన్ టీ యూ సీ సెంట్రల్ సెక్రటరీ శ్రీ చిప్పకుర్తిసదయ్య ,బ్రాంచ్ నాయకులు కె. శంకర్, అసిస్టెంట్ బ్రాంచ్ నాయకులు కె. బాలరాజు ఐ ఎన్ టీ యూ సీ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు



ఎమ్. శ్రీతుకు సమ్మయ్య కేటీకే -6 :చిరుత లక్ష్మి నారాయణ, కేటీకే-5 : గట్టు రాజు, కేటీకే-8 : సంగం శ్రీనివాస్ కేటీకే-ఓ సీ 3: హరి కృష్ణ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు కేటీకే-1: భరత్ శ్రీనివాస్ కేటీకె -5 : గంధం సంతోష్ కేటీకే-8 : మాతంగి రమేష్ కేటీకే -ఓ సీ 3 ప్రాజెక్ట్ : చల్లూరి రాము, ఐ ఎన్ టీ యూ సీ సీనియర్ నాయకులు అప్పం రాములు గారు,బండ బాపు గారు, అజ్మీర తిరుపతి గారు, అగ్గి బాపు , చిరంజీవి, కుమార్,చెట్టి శ్రవణ్, రఘు నాథ్ రెడ్డి, మెండే నరేష్, రాకేష్ , గాజుల మల్లయ్య, పయ్యల శ్రీనివాస్, కృష్ణ, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తున్న ఉపాధి కూలీలు






ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేవీ రామిరెడ్డి 3 ఎంపీడీవో ఎం ఎర్రయ్యకు వినతి పత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి కూలీలు

## కదం తొక్కిన ఉపాధి కూలీలు

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన

## విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

## ఉపాధి భద్రతకు చర్యలు చేపట్టాలని డిమాండ్

## వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవీ రామిరెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు కథం తొక్కారు. తొలుత స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ప్లకార్డులతో నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల సహకారంతో నాటి యూపీఏ హయాంలో వ్యవసాయ కార్మికుల వలసలను నివారించాలని తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూలీల బతుకులకు భద్రత కల్పించిన ఉపాధి హామీ పథకాన్ని విబిజిరాంజీ పథకంగా మార్పు చేసి పని ప్రదేశంలో అనేక షరతులు విధించి చివరకు పథకాన్ని తొలగించేందుకు పూనుకుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కూలీలకు సకాలంలో బిల్లులు అందక సరిపడా పని దినాలను కల్పించకపోవడంతో పనులు లేక కూలీలు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జాబు కార్డు మంజూరు చేసి ఏడాదికి 150 రోజులు పాటు ఉపాధి పనిని కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరి చేయాలని, రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని, ఏడాదికి ఉపాధి కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ పగిడికత్తుల నాగేశ్వరరావు, పెద్దిరాజు నరసయ్య, కే జానకి సామలేటి పద్మ, ప్రమీల, విజయ, శ్యామలైటి ముత్తమ్మ, కాలువ కోటేశ్వరరావు, దేగల హరి ప్రసాద్, గిరిజాల ఉపేందర్, గాదే వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, పసుపులేటి నారాయణ, కంటి పుల్లయ్య, మధు, దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ ప్లీనరీ కి ప్రతి గడప నుంచి కదిలిరావాలి

## ఉద్యమ ఆకాంక్షాలను సాధించేందుకు నడుం బిగించాలి.

## టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవగాని శంకర్రావు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం హైద్రాబాద్ లో జరగనున్న తెలంగాణ జన సమితి ప్లీనరీ కీ ప్రతి వాడనుండి ప్రతీ ఇంటి నుంచి ఉద్యమకారులు కదిలిరావాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు.... మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం ప్రీకర్ పోస్టర్ ను ఆవిష్కరించాడు.. ఆనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... బీటిఎస్ 4 వ సర్ హైద్రాబాద్ మే 12 న జరుగుతుందని తెలిపోరు ఈ ప్లేకిరీ విజయంతం కోసం కార్యకర్త అధిక సంఖ్యలో పాల్గొవాలడి సూచించారు..
ప్లీనరీ జయప్రదం ను కోరుతూ... గ్రామాలలో విస్తుతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ ను నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించాడు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరు సాగించనున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నయ రాజకీయాలకు వేదికగా నిలిచిన టీజేఎస్ ప్లీనరీ తరువాత మరింత బలోపేతం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, డీగ రాములు, పి ధనమూర్తి, మల్హూర్, ఆంజనేయులు, యాదయ్య, వెంకటేశ్వర్లు కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు....



## వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో.

# వేసవి దాహార్తి కోసం మజ్జిగ, పెరుగన్నం, పులిహోర, అరటి పండ్లు, స్వీట్స్ పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి దాహార్తి కోసం మహాసభ కార్యాలయం ముందు పాత బీట్ బజార్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం 21 రోజులు33 దాతల సహకారంతో సుమారు 30 వేల మంది పైగా మజ్జిగ పెరుగన్నం పులిహోర అరటి పళ్ళు స్వీట్స్ తదితర పదార్థాల్ని పంపిణీ చేయడం జరిగింది. సమాజంలో అందరికంటే ఎక్కువగా సేవా కార్యక్రమాలు చేపట్టే ది ఆర్యవైశ్య జాతి అలాంటి జాతి బ్లడ్ లోనే సేవ అనేది ఉంటుంది కనుక ఈ వేసవి కాలంలో లక్ష మందికి మజ్జిగ పంపిణీ తదితర సరఫరా చేయాలని పనిచేస్తున్నామని దుబ్బ శ్రీనివాస్ తెలిపారు అధ్యక్షుడు
గత ఐదు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తావు వీటితోపాటు కులమతాలకు అతీతంగా అన్నదానం మజ్జిగ పంపిణీ జాబ్ మేళా హెల్త్ క్యాంప్స్ ఇలాంటి కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుంది భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్యుల సహాయ సహకారాలు తోటి నిరంతరం ఈ కార్యక్రమానికి కొనసాగిస్తామని శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఓలం సదాశివుడు అల్లాడి వీరభద్రయ్య కార్యదర్శి సురేష్ చిన్నాల. పటూరి సుధాకర్ ఎం లక్ష్మి చిటిమల్ల రాధిక వాసవి నమశ్శివాయ నాగేశ్వరరావు వీటితోపాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు ఈరోజు 2000 మందికి మంచిగా పంపిణీ చేశారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన.

## 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేటి రోజులల్లో చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్నవారినే సమాజం గౌరవిస్తుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఇంటర్మీడియట్ పరీక్షలలో తమ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతిభ సాధించిన వారికి ప్రగతి నగర్ కాలనీ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బొకే మెమొంటోళ్లు అందించి అభినందనలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు ప్రణాళికల గురించి దిశా నిర్దేశం చేశారు విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి కష్టపడాలని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించడానికి కృషి చేయాలని మరుపల్ల రవి అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖలీల్ లెక్చరర్ రామశంకర్ లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను జీవితంలో విజయాలను సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూక్య వీరన్న కమిటీ సభ్యులు పత్తిపాక శీను సుతారీ భాస్కర్ దాసి నాగరాజు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు.







మకర వాహనము, చంద్ర ప్రభ వాహనం, ఎదురుకోర్ల ఉత్సవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పై సాయంకాలం చంద్రప్రభ వాహనం పై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవిపంబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని అలాగే మన మనస్సును ప్రేరేపిస్తాడు చంద్రుడు. చల్లదనానికి ప్రతీక చంద్రుడు. చంద్రప్రభవాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మనస్సుకు స్వాంతన లభిస్తుంది. స్వాంతచిత్తుడైన జీవుడికి సాధనలో సంపత్తి కలిగి ఇహపర సౌఖ్యాలతో వర్ధిల్లుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉషకాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ రామల సునీత, ధర్మకర్తలు మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, శ్రీ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా హనుమకొండ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం అతిథులకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు శ్రీ నాగవెల్లి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కురిమిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రమేష్, కోశాధికారి శ్రీరాముల నరేందర్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అభిషేకం అనంతరం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు తదుపరి ఆలయానికి విచ్చేసిన అశేష భక్త జనావళికి దాదాపు వెయ్యి మందికి నాయీ బ్రాహ్మణ కులసంఘం వారు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ ఉభయదాతలు వరంగల్ జిల్లా వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గండికోట సంపత్-స్వప్న, మల్లయ్య- సరోజ, మహేష్-అనూష, కంది సురేష్-మేరి, వల్లెపు వెంకటేష్-కమల తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం గం॥ 07-00లకు ఎదుర్కోలు ఉత్సవం (కళ్యాణ రాయబారం) ప్రారంభమైంది. శివకళ్యాణ రాయబారంపై ప్రఖ్యాత సంస్కృత పండితులు, సరస భాషణ భూషణులు బ్రహ్మశ్రీ గోరుగంతు భాస్కరవెంకట సుబ్రహ్మణ్య శర్మ, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా మరియు ప్రసిద్ధ సంస్కృత పండితులు రాయప్రోలు వెంకట సత్యకామేశ్వర శర్మ, పిఠాపురం, కాకినాడ జిల్లా నిర్వహించిన శివకళ్యాణ రాయబార ఘట్టం ఆహూతులను అలరించింది. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు కైలాసంలో ఉండి శివపార్వతుల కళ్యాణ రాయబారం నిర్వహిస్తున్న చందంగా ఒక అద్భుతమైన అనుభూతికి లోనయ్యారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రామగుండంలో బీజేపీ పోరాటం ఫలితం... ఎంఆర్ఓ నియామకం..!

నిరసన దీక్షకు స్పందించిన కలెక్టర్ స్పందన ప్రశంసనీయం..!

అధికారులతో సమన్వయం అవసరం... ఎమ్మెల్యేకు సూచనలు..!

బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి.

నీలగిరి వార్త గోదావరిఖని :

రామగుండం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ నాయకులు చేపట్టిన నిరంతర పోరాటం సార్థకమైంది. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం నిర్వహించిన నిరసన దీక్షకు స్పందన లభించింది...ఈ నిరసనకు స్పందించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమస్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, తక్షణమే ఎంఆర్ఓ నియామకానికి ఆదేశాలు జారీ చేశారు. దీని ద్వారా స్థానిక ప్రజల పరిపాలనా ఇబ్బందులు తొలిగిపోనున్నాయి...ఈ సందర్భంగా బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి, ఎంఆర్ఓ కి శుభాకాంక్షలు తెలియజేశారు.. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.... రామగుండం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు.అలాగే రామగుండం ఎమ్మెల్యే కూడా అధికారులను అనవసర ఒత్తిళ్లకు గురి చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పని చేయాలని సూచించారు.భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని



పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజల అభ్యున్నతి, పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులవ లక్ష్మీ నరసయ్య - పద్మ, తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంటి సుభాష్,కొమ్ము గట్టయ్య, ఊరగొండ అపర్ణ, వెల్తూరి సరిత - రాజయ్య, అంకరి భరత్,ఇరుగురాల శివకుమార్ - శారదా,బియ్యాల మహేందర్, మాడ ప్రభాకర్ రెడ్డి,జక్కన బాలు,జక్కుల పద్మ,బూడిద హర్ష,శిలారపు కళ్యాణ్, బండారి శాం పటేల్, శంకర్,శారద, తిరుమల తదితరులు పాల్గొన్నారు...

## మణుగూరులో “రెడ్డీస్ కళ్యాణమండపం” శంకుస్థాపనకు ఘన ఏర్పాట్లు

నాసిరెడ్డి. విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిదినీలగిరి వార్త



మణుగూరు పట్టణంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించబడనున్న ప్రతిష్టాత్మక “రెడ్డీస్ కళ్యాణమండపం” శంకుస్థాపన కార్యక్రమం ఈ నెల 23వ తేదీ గురువారం ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానుండటంతో ప్రాంతంలో విశేష ఆసక్తి నెలకొన్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానుండగా, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కూడా పాల్గొననున్నారు. అదేవిధంగా రాష్ట్ర రెడ్డి సంఘం ప్రముఖ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు వెల్లడించారు. సామాజిక ఐక్యతకు, సంఘ అభివృద్ధికి ప్రతీకగా నిలిచే ఈ కళ్యాణమండపం నిర్మాణం ప్రాంతీయంగా కీలక ప్రాధాన్యత సంతరించుకోనుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విస్తృత ప్రచారం చేయాలని నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి కోరారు.

## మాదారం గ్రామపంచాయితీ లోని పోచంపల్లిలో మార్నింగ్ వాక్... ఎంపీడీవో తనిఖీలు

ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు సూచనలు

ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాల సౌకర్యాలపై సమీక్ష

నీలగిరి వార్త:తాండూర్

తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొని గ్రామంలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుసనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు.ముందుగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించిన ఎంపీడీవో, కూలీలకు అందుతున్న సౌకర్యాలు, పనితీరును సమీక్షించారు. కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, త్రాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల నాణ్యత, పురోగతిపై సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చూడాలని ఆదేశించారు.తదుపరి పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో, పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులు వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ఉండేలా చూడాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయురాలు శిరీష గారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లావుద్దీన్, ఈజీఎస్ ఈసీ రమేష్,వార్డ్ సభ్యులు గొర్లపల్లి బానేష్,మరియు పోచంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఘనంగా కృష్ణవేణి స్కూల్స్ గ్రాడ్యువేషన్ డే వేడుకలు .







విద్యా ప్రమాణాల్లో విద్యార్థులకు అండగా నిలిచిన తల్లిదండ్రులకు కృతజ్ఞులు తెలిపిన విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి.

నీలగిరి వార్త, గోదావరిఖని :

గోదావరిఖనిలోని స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో , మంగళవారం నాడు స్నాతకోత్సవం (Graduation Day) వేడుకలు ఘనంగా నిర్వహిం చబడినవి. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో యూకేజీ మరియు 5వ తరగతి విద్యార్థుల చేత కార్యక్రమం ఆరంభించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి స్నాతకోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వారు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రయాణంలో వారికి మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులు, స్నేహితులు మరియు గురువులకు కృతజ్ఞతలు తెలిపే ప్రత్యేక సందర్భమే ఈ గ్రాడ్యుయేషన్ డే అని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల విజయాలలో వారి సహకారం మరియు పాత్రను గుర్తించే రోజుగా ఈ వేడుకను చిన్నారుల చేత నిర్వహించడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు పురస్కారాలు అందజే యబడినవి. కార్యక్రమం చివరగా అకాడమిక్ ప్రిన్సిపల్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు రాజీరెడ్డి మార్కండేయ కాలనీ బ్రాంచ్ , సత్యనారాయణ, మారుతి నగర్ బ్రాంచ్ , సిరాజ్ బేగ్, ఎన్టిపిసి బ్రాంచ్ ,శైలజ ION- అడ్డగుంటపల్లి బ్రాంచ్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ...





రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి ..

జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తఏప్రిల్ :21

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని , మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదశీలించి, మెనూ ప్రకారం వహించాలని సూచించారు. తాజా కూరగాయల వినియోగం, ఆహార తయారీ, వడ్డింపులో పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. అనంతరం బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రియు దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, లైటింగ్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్--126 దొడ్డు రకం ధాన్యం నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి, పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి రైతులకు నష్టం కలగకుండా చూడాలని తెలిపారుప్రతి రైతు వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు రిజిస్టర్, రసీదు పుస్తకాలను పరిశీలించి నమోదు విధానాన్ని సమీక్షించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేచినీ రోడ్డు సమీపంలో విషాదం... కారు బోల్తా -- మహిళ మృతి

అర్థరాత్రి ప్రమాదం... ఫంక్షన్ నుంచి తిరుగు ప్రయాణంలో విషాదాంతం

డ్రైవర్ సహా ముగ్గురికి గాయాలు... పోలీసుల కేసు నమోదు

నీలగిరి వార్త;తాండూర్

తాండూరు మండలం రేచినీ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కరుణశ్రీ (50) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం, బెల్లంపల్లి ప్రాంతంలో జరిగిన రాత్రి సుమారు 11 గంటల సమయంలో వాహనం అదుపుతప్పి బోర్లా పడింది. ఈ ఘటనలో కరుణశ్రీ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. కారిని సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న తాండూర్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది.

# డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఏ.డి) పై అవగాహన అత్యవసరం

### యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ వైద్యులు .డా. ప్రభాకర్ సీనియర్ కన్సల్టెంట్, వాస్కులర్ సర్జన్, ఎండో వాస్కులర్ సర్జన్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వైద్యులు .డా. ప్రభాకర్ మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ సమస్య వేగంగా పెరుగుతోందని ఆయన వివరించారు.పి.ఏ.డి అనేది కాళ్లకు, పాదాలకు వెళ్ల రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడం జరుగుతుంది అని తెలిపారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చని హెచ్చరించారు.నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చున్నారు.డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు.
ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని




పూర్తిగా నివారించవచ్చని డా.ప్రభాకర్ స్పష్టం చేశారు.ఈసందర్భంగా కరీంనగర్ జిల్లా వాసులకు ప్రతి నెల మూడవ మంగళవారం ఉదయం 10 గంటల. నుండి సాయంత్రం 4 గంటల వరకు యశోద మెడికల్ సెంటర్ లో ఓపిడీలు నిర్వహించబడుతున్నాయని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ప్రభాకర్ పాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది నవీన్ చక్రవర్తి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు వరం 'కళ్యాణలక్ష్మి'

### సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఆడబిడ్డల పెళ్లి ఆ కుటుంబానికి ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటోందని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యాసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు. మంగళవారం అంబర్ పేట నియోజకవర్గంలో 400 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్ లను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంగ్రెస్ నేతలు రోహిన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ లతో కలిసి ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు మాట్లాడుతూ.... ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాల్లో కళ్యాణ లక్ష్మీతో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని అన్నారు. అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహర్నిశలు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోయినపల్లి బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మరియు బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు ఐసిడీఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు సోమవారం రోజున బూరుగుపల్లి సర్పంచ్ పెంచాల సౌమ్య ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు అస్సెస్మెంట్ కార్డులు పిల్లలకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు మరియు బోయినపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీచర్ భవాని బురుగుపల్లి అంగన్వాడి టీచర్ రాజేశ్వరి ఆయాలు తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలకు సన్మానం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రామడుగు మండలం దేశరాజు పల్లెలో నూతనంగా జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ సర్పంచ్ కోల రమేష్ ను మరియు జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన పంజాల శ్రీనివాస్ గౌడ్ వీళ్లిద్దరిని స్వగృహం లలో కాంగ్రెస్ నాయకులు చింతపంటి అశోక్ శాలువా, బొకేతో, సత్కరించారు. చింతపంటి అశోక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇంకెన్నో ఉన్నతమైన పదవులు రావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తి మధు, ఈశ్వర్, అజయ్ ,కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడ రాజన్న ఆలయం నుంచి జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజంకు ఘన వీడ్కోలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 17 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సేవలందించిన జూనియర్ అసిస్టెంట్ శ్రీ జన్మంచి లక్ష్మీరాజం బదిలీపై జగిత్యాల జిల్లా పెంబట్లలోని శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లారు ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి ఆయనకు బదిలీ ఉత్తర్వులు అందజేసి, స్వామివారి శేషవస్త్రం మరియు లడ్డూ ప్రసాదాన్ని అందించారు.తదనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ తరఫున అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి వంశీ మోహన్ సమక్షంలో ఆలయ సిబ్బంది లక్ష్మీరాజం ని కండువాతో సత్కరించి, ఆయన సుదీర్ఘ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో డీఈవో భాస్కర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘునందన్, ఏఈఓ శ్రవణ్ కుమార్, జయకుమారి పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నరేందర్, రాజు పూజిత,శివ సాయి మరియు ఇతరులు పాల్గొన్నారు.రుద్రంగి అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే



# డీలిమిటేషన్ లేకుండ ప్రభుత్వం-విపక్షం సమిష్టిగా ఒకే మహిళ బిల్లు పెట్టి బీసీ మహిళలకు సబ్ కోట ఆమోదించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ఓబీసీ వర్గాల హక్కుల పరిరక్షణకు కులగణన అత్యవసరం

### పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణలి



డీలిమిటేషన్ కు సంబంధం లేకుండ సమాలోచనతో,సమిష్టిగా సాంకేతిక మార్పులతో ఒక్కటే మహిళ బీసీ మహిళలకు సబ్ కోటాను సైతం కల్పిస్తూ మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఏకగ్రీవంగా ఆమోదించాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ మాట్లాడుతూ ప్రధానిని,విపక్షాలను కోరారు.రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ మరికొంత కాలం జీవించి ఉన్నను జనగణనలో కూలగణన చేపట్టి బీసీ కుటుంబాలను లెక్కించాలని నరేందర్ కేంద్రాన్ని కోరారు.బీసీలు జనాభ లెక్కన చట్ట సభల్లో బీసీలు లేరని,రెండు, మూడు కులాలకు చెందిన వారే ఎమ్మెల్యేలు ఎంపీలుగా 50 శాతం ఉన్నారని అన్ని వర్గాలు జనాభా దామాషాన చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉండాలని,పెత్తనం లేని ప్రజాస్వామ్యం అందించాలని, అందుకు ప్రభుత్వాలు చిత్త శుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ కోరారు.

# ఎదురుగట్ల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత ఆద్వర్యంలో

### ముఖ్య అతిథిగా సర్పంచ్ సంధ్య తిరుపతి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని ఎదురుగట్ల అంగన్వాడి కేంద్రంలో ఫ్రీప్రైమరీ స్కూల్ పిల్లలకు 3-5 లకు మరియు 5 సంవత్సరాలు పూర్తి నిండిన వారికి గ్రాడ్యుమేషన్ డే సెలబ్రేషన్ జరిపి వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రవైజర్ సరిత మహిళ సాధికారిత జండర్ స్పెషలిస్టు త్రివేణి సర్పంచ్ సంధ్య తిరుపతి అంగన్వాడి టిచర్ విజయ ఏఎన్ఏమ్ శ్రీలత ఆశ వర్కర్ తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు



# రుద్రంగి అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు పోషణ్ పక్వాడ్ లో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రంలో జరిగేటటువంటి ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఐదు రకాల అభివృద్ధిలు అనగా శారీరక మానసిక, భాషా, సృజనాత్మకత ,సామాజిక వ్యక్తిగత భావోద్వేగా అభివృద్ధిలు పెంపొందించవచ్చును. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఆటపాటల ద్వారా మరియు ప్రత్యక్ష పద్ధతి ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసిస్తారు. ఈ మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో మెదడు మొక్క కణాలు 85 శాతం అభివృద్ధి చెందుతాయి. కాబట్టి ఈ సమయంలో పిల్లలకు మంచి పోషకాహారము మరియు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారి యొక్క చక్కటి భవిష్యత్తుకు పునాది వేసిన వాళ్ళం అవుతాం .కాబట్టి అందరూ అంగన్వాడి కేంద్రాల యొక్క సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకర్షించారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంజుల జ్యోతి శారద అనసూయ కవిత సరిత రజిత వసంత సుమితలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లను అందజేసిన జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి







### ఐవిఎఫ్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి హెల్మెట్ల ను,ప్రశంస పత్రాలను అందజేసి అభినం దించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లేని, మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని, నిబంధనలను పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్, యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్, కొమిరిశెట్టి గంగ రాజం,అర్వపల్లి రమేష్,కూర దిగంబర్, తాటిపాముల సుధాకర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ? చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మహేష్ కుమార్, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.




# గాంధీ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలకు 3-5 లకు మరియు 5 సంవత్సరాలు పూర్తి నిండిన వారికి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ జరిపి వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టిచర్ శ్రీవాణి ఏఎన్ఎమ్ ఆశ వర్కర్ తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు





# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో మరియు జిల్లా కేంద్రంలోని పట్టణ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు నేరుగా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. రైతు వేదికల వేదికగా రైతుల సంక్షేమంతో పాటు, ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కష్టకాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్యాడీ ప్రొక్యూర్మెంట్ సెంటర్ మరియు పీపీసీ లను పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి, కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్మెంట్ సెంటర్ మరియు గోకుల్ తాండా పీపీసీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓపిఎంఎస్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, డీఎం (సివిల్ సప్లైస్), డి ఆర్ డి ఓ, డి సి ఓ, డి ఎల్ ఎం ఓ, ఏడి (మార్కెటింగ్) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# కామారెడ్డిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా 'ఆరోగ్య పూజ' మరియు 'అన్నప్రసాద వితరణ'

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రమైన 'ఆరోగ్య పూజ' కార్యక్రమం నిర్వహించబడింది. సమస్త మానవాళి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాల కోసం అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు.ఈ పుణ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పూజలో పాల్గొని, భక్తి పారవశ్యంతో అమ్మ భగవాన్ వారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ఎర్రం విజయ్ కుమార్ సేవా తత్పరతఈ పవిత్ర కార్యం విజయవంతంగా సాగడంలో ఎర్రం విజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. నిస్వార్థ సేవా భావంతో, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్నప్రసాద వితరణ ప్రక్రియను ఆయన పర్యవేక్షించిన తీరు ఎంతో అభినందనీయం. అమ్మ భగవాన్ వారి మార్గదర్శకత్వంలో, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం విజయ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం.పూజలో పాల్గొన్న భక్తులందరికీ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాము."లోక సమస్తా సుఖినో భవంతు"



# పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో జూదం, పేకాట వంటి అక్రమ సామాజిక రుగ్మతలను రూపుమాపడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిరంతర నిఘా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో, మంగళవారం జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి మొత్తం 9 మంది పేకాటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదుతో పాటు మొబైల్ ఫోన్లు మరియు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని చుక్కాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకొని, వారి వద్ద నుండి రూ. 3,750 నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా, కామారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 7,590 నగదు, 5 మొబైల్ ఫోన్లు మరియు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగింది. ఈ రెండు ఘటనలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది ఒక వ్యసనం. క్షణికమైన లాభం కోసం ఆశపడి కష్టార్జితాన్ని కోల్పోవడమే కాకుండా, మీపై ఆధారపడిన కుటుంబాలను కష్టాల్లోకి నెట్టవద్దు. పేకాట ఆడుతూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.గౌరవప్రదమైన సమాజంలో జూదానికి చోటు లేదని, అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కితే జైలు శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.



# యావపూర్ గ్రామంలో విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు





### గ్రామ సర్పంచ్ శివలీల లక్ష్మణ్ సమక్షంలో నిర్వహించారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో మంగళవారం నాడు శంకర్పల్లి విజయ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామంలో ఉన్న ప్రజలకు గ్రామ సర్పంచ్ శివలీల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ శివలీల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ తమకు ఉన్న అనారోగ్యం పట్ల ఉన్న సమస్యలను నిపుణుల చేత పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ అతిఫ్ మాట్లాడుతూ. ఇప్పటికీ 100 నుండి 120 ఓపీలు చూడడం జరిగిందని అందులో భాగంగా షుగర్, బిపి, ఒళ్ళు నొప్పులు, మోకాళ్ళ నొప్పులతో, గ్రామంలో 42 50 సంవత్సరాలు 60 సంవత్సరాలు ఉన్న వారికి చాలా ఇబ్బంది పడుతున్నారని డాక్టర్. అతిఫ్ తెలిపారు. విజయ హాస్పిటల్ లో ఉన్న ప్రత్యేకతలు కీళ్ల మార్పిడి నడుము నొప్పి సమస్యలకు అదే విధంగా యూరాలజీ న్యూరాలజీ క్రిటికల్ కేర్ డయాబెటాలజీ థైరాయిడ్ చికిత్స వంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణుచే కార్పొరేట్ వైద్యం మన విజయ హాస్పిటల్ ఉంటుందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ సంతోష్ కుమార్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ విజయ హాస్పిటల్ సిబ్బందితోపాటు. గ్రామ కార్యదర్శి కిషన్ రెడ్డి, కుమార్, రాములు, సత్యనారాయణ, అనంత య్య, మహేందర్, సుజాత, అంజమ్మ, మమత, నాగమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 న చలో ఫతేపూర్ విగ్రహాల ఆవిష్కరణ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం**

మండల కేంద్రంలో శంకర్పల్లి మున్సిపాలిటీ పతేపూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణకు నవపేట్ మండల కేంద్రంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కడిగాళ్ల ప్రవీణ్ మాదిగ రవీందర్ వచ్చి గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రవీణ్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్థానిక ఎమ్మెల్యే యాదయ్య ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ కళాకారులు ప్రజాయూద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న రేలారే గంగా మున్సిపాలిటీలోని నాయకులందరూ రానున్నారు అని వారు అన్నారు మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు రవి కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి ఆనందం జాహిర్ చెంద్రయ్య మండల అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేసిన

### చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబు పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం నూతనంగా అందజేసిన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యఅనంతరం(ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రంలో భాగంగా లిఏప్రిల్ 20 నుండి 26 వరకు 'సంక్షేమ వారం లో బాగంగ ఈ రోజు నవాబుపేట మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టల్ ను పరిశీలించారు..ఈ సందర్భంగా శాసనసభ్యులు. కాలే యాదయ్య మాట్లాడుతూ:"అంగన్వాడి టీచర్లు గ్రామీణ స్థాయిలో చిన్నారుల అభివృద్ధికి, గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ స్మార్ట్ ఫోన్లు వారి పనితీరును మరింత సులభతరం చేస్తాయి. టెక్నాలజీ సహాయంతో సేవలను వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుంది.అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల పోషణ, ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. టీచర్లు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, మరింత మెరుగైన సేవలను అందించాలని కోరుకుంటున్నాను."ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..






# లంచం డిమాండ్‌పై ఫిర్యాదు పోలీస్ అధికారుల పట్టివేత

### మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సరోజ ఎస్సై రాణి 20వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వ్యక్తిగత కుటుంబ వివాదానికి సంబంధించిన కేసులో లంచం డిమాండ్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కౌన్సిలర్ ఇర్షాద్ తెలిపిన వివరాల ప్రకారం, తన కుటుంబ సమస్యను తప్పుదారి పట్టించి సెక్షన్ 498ఏ కింద కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వికారాబాద్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ బెయిల్ పేరుతో ఒక్కొక్కరికి ?10,000 చొప్పున మొత్తం ?60,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. అవినీతి డిమాండ్‌ను సహించలేక సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో, లంచం స్వీకరిస్తున్న సమయంలో పోలీస్ అధికారులు పట్టుబడినట్లు తెలిపారు.
ఇది వ్యక్తిగత విషయం మాత్రమే కాకుండా సమాజంలో జరుగుతున్న అవినీతిపై పోరాటమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదుగురు అవినీతి అధికారులను చట్టం ముందు నిలబెట్టడంలో తాను భాగస్వామి అయినట్లు చెప్పారు.అవినీతి ఎక్కడ జరిగినా ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, చట్టం వారికి అండగా ఉంటుందని కౌన్సిలర్ ఇర్షాద్ విజ్ఞప్తి చేశారు.




# ఎండల తీవ్రతపై జాగ్రత్తలు పాటించాలి:

### లింగంపల్లి ఉప్ప సర్పంచ్. జి. ప్రవీణ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట మండలంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్కాతల గ్రామ ఉప్పు సర్పంచ్ జి ప్రవీణ కుమార్.సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.హీట్ స్ట్రోక్ వంటి సమస్యలను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తలనొప్పి, అలసట, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్ప సర్పంచ్ ప్రవీణ కుమార్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వేసవి కాలాన్ని సురక్షితంగా గడపాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డా. అశోక్ కుమార్ చింతలపూడి

**అద్దంకి ఏప్రిల్ 21 నీలగిరి వార్త**


రాష్ట్రంలో భానుడి ప్రతాపం రోజురోజుకు పెరుగుతోందని, ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి కోరారు. ఎండ తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోయే ప్రమాదం ఉందని దాహం వేయకపోయినా తరచుగా మంచినీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ,పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక అత్యవసరమైతే తప్ప వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు బయటకు రాకపోవడమే మంచిది అన్నారు.నూనెలో వేయించిన పదార్థాలు, మసాలా ఆహారం తగ్గించి.. తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి అన్నారు.బయటకు వెళ్లేటప్పుడు లేత రంగు కాటన్ దుస్తులు ధరించి గొడుగు, టోపీ లేదా కర్చీఫ్ వంటివి తప్పనిసరిగా వెంట తీసుకొని వెళ్లాలన్నారు.సామాన్య ప్రజలు, ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు ఎండలో పని చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైనా వడదెబ్బకు గురైనట్లు అనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లాలని సూచించారు.



# ప్రమాదాలకు చెక్ పెట్టేలా కన్వెక్స్ మిర్రర్ ఏర్పాట్లు చేసిన కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి.

**కంభం ఏప్రిల్ 21 నీలగిరి వార్త**

కంభం మండలంలోని కందులాపురం సెంటర్ ప్రాంతంలో రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచనల మేరకు ఈరోజు మంగళవారం కంభం మండలం ఎస్సై శివకృష్ణారెడ్డి కన్వెక్స్ మిర్రర్ ఏర్పాట్లు చేశారు. మూలమలుపుల వద్ద వాహనదారులకు స్పష్టమైన దృశ్యం కనిపించేవిధంగా ఈ అద్దాలు ఉపయోగపడతాయని ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మిర్రర్ ద్వారా మూల మలుపుల వద్ద వచ్చే వాహనాలను ముందుగానే గమనించే అవకాశం ఉంటుందని తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గే ఛాన్సు ఉందని ఎస్సై అభిప్రాయపడ్డారు. ఇంకా ఎస్సై శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు పోలీస్ అధికారులు ఇచ్చిన సూచనలు సలహాలు పాటించాలని మరియు పాదచారులు కూడా రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



# కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సుపై అవగాహన సదస్సు.

**నరసరావుపేట ఏప్రిల్ 21 నీలగిరి వార్త**

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పీజీ ప్రవేశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఎన్ యు ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ మరియు ఓ ఎస్ డి ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్. రవికుమార్ మాట్లాడుతూ, ఉన్నత విద్య ద్వారానే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని పిలుపునిచ్చారు. పీజీ కోర్సులలో ఉన్న అవకాశాలను, పరిశోధనా రంగంలో (రీసెర్చ్ ) ఫిజిక్స్ ప్రాముఖ్యతను వివరించారు.మరో అతిథి, ఏ ఎన్ యు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ దివ్యతేజ మూర్తి మాట్లాడుతూ, సామాజిక సేవ మరియు గ్రామీణాభివృద్ధి రంగాల్లో యువత పాత్రను, పీజీ స్థాయిలో ఆయా కోర్సుల ప్రాధాన్యతను తెలియజేశారు.డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ నుండి పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ గాలయ్య మాట్లాడుతూ, ఏఎన్ యూలో ప్రవేశాల ప్రక్రియ, వివిధ విభాగాల్లో ఉన్న సీట్ల వివరాలు మరియు అడ్మిషన్ పొందే విధానంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల కెరీర్ మార్గదర్శనం కోసం ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, విశ్వవిద్యాలయ నిపుణులు నేరుగా వచ్చి వివరించడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్కె సతీష్ బాబు , అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వర రావు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

